RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 424 | 16 గురువారం జూలై 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్

# మైలురాయి

**: సీఎం రేవంత్‌రెడ్డి**



ఫ్యూచర్ సిటీని ప్రపంచంలోనే అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనివల్ల మరిన్ని పెట్టుబడులు, అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను ఆహ్వానిస్తున్నామని రేవంత్ తెలిపారు. గతేడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌కు 108 దేశాల నుంచి పరిశ్రమలు పాల్గొన్నాయని గుర్తు చేశారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దతామని పేర్కొన్నారు. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో తెలంగాణ వాటా 10 శాతం ఉండేలా కృషి చేస్తామని అన్నారు. ఈ లక్ష్యాల సాధనకు భారీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు అవసరమని, అందుకే 'తెలంగాణ రైజింగ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం మంత్రులు, అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు నగరంలోని పరిశ్రమలను దశలవారీగా తరలిస్తామని, మెట్రో విస్తరణ చేపడతామని సీఎం వెల్లడించారు. డీజిల్ తో నడిచే ఆర్టీసీ బస్సులను నగరం వెలుపలికి తరలించి, వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి జీరో ట్యాక్స్ విధించే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి కాలుష్య రహితంగా మారుస్తామని, మెట్రో విస్తరణ, మూసీ పునరుద్ధరణ, పరిశ్రమల తరలింపుతో కూడిన ప్రాంతాన్ని 'కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)'గా అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో సేవల రంగానికి అనుగుణంగా పునర్నిర్మిస్తామని చెప్పారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు 10 కిలోమీటర్ల పరిధిని తయారీ పరిశ్రమల (మ్యాన్యుఫ్యాక్చరింగ్) జోన్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములు ఇచ్చిన రైతుల సేవలను ప్రభుత్వం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని రేవంత్ అన్నారు. వారికి ఎలాంటి నష్టం జరగకుండా తగిన పరిహారం అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ

**: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్**




రాష్ట్రంలో 50 నామినేటెడ్ పదవులను ఈ నెలలోనే భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ప్రస్తుతం మంచి పనితీరు కనబరిచిన వారిని రెన్యువల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అవుతామన్నారు. మండల కమిటీలలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు. ఎంపీ రేణుకా చౌదరితో కూడా మాట్లాడానని మహేశ్ తెలిపారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టుగా రేణుక తనతో చెప్పారని అన్నారు. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు అని తెలిపారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికీ గాంధీభవన్ కు రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు.

### ఎల్‌నినో ప్రభావంతో రైతులు నష్టపోతున్నారు..

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

**: మంత్రి తుమ్మల**



ఎల్‌నినో ప్రభావంతో రైతన్నలు కొంత నష్టపోతున్నారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అనుకున్న సమయానికి వర్షాలు లేకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. దానికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వైపు వెళ్తే బాగుటుందని సూచించారు. రేపటి నుంచి ఆగస్టు రెండో వారంలోగా ఆరుతడి పంటలపై అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఆయా జిల్లాల వారీగా వివరాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఈ పంటల కోసం అన్నదాతలకు తమ ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాన్ని ఇంకా నిర్ణయించలేదని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటమే తమ కర్తవ్యమని తెలిపారు. కంది, సొయాబీన్, పెసర, మినుము, జొన్న, సజ్జ సాగుకు రైతులు సిద్ధపడాలని సూచించారు. వర్షాల మీద ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడం సరికాదని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు, ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షపాతం తగ్గుతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## మళ్లీ పుంజుకోనున్న రుతుపవనాలు



గత కొన్ని రోజులుగా దేశంలో అనేక ప్రాంతాల్లో వానలు తగ్గి ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చల్లని కబురు చెప్పింది. మందగించిన నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా మళ్లీ పుంజుకోనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడుతున్న ఒక బలమైన వాతావరణ వ్యవస్థ (అల్పపీడన ద్రోణి) కారణంగా ఈ రుతుపవనాలు తిరిగి చురుగ్గా మారేందుకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయని శాస్త్రవేత్తలు వెల్లడించారు. బంగాళాఖాతంలో కదలికలు.. వర్షాల పునరాగమనం


ఈ తాజా అల్పపీడన ప్రభావంతో జులై మూడో వారంలో దేశవ్యాప్తంగా వర్షాలు మళ్లీ ఊపందుకోనున్నాయి.

ప్రధానంగా మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాలు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా), తూర్పు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేస్తోంది. వ్యవసాయ పనులకు ఈ వర్షాల పునరాగమనం ఎంతో కీలకం కానుంది. వర్షాలు లేక ఆందోళన చెందుతున్న రైతులకు ఈ వార్త పెద్ద ఊరటనిస్తోంది. ఈ అల్పపీడన వ్యవస్థ పశ్చిమ-వాయవ్య దిశగా కదిలే కొద్దీ దేశంలోని అంతర్గత ప్రాంతాలలో మేఘాలు దట్టంగా అలముకుని, రాబోయే వారం రోజుల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. రాబోయే 48 గంటల్లో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

### పోక్సో నిందితుడికి అతడి వల్లే బెయిల్..

## ఇదేనా మహిళల రక్షణ?

**: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**




కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మహిళల భద్రత పూర్తిగా గాలికి కొట్టుకుపోయిందని, ఆడబిడ్డలను కాపాడుకునే నాథుడే కరవయ్యాడని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రంగారెడ్డి జిల్లా షాబాద్ దారుణ ఉదంతంపై ఆయన మాట్లాడారు. ఈ కేసులో ప్రభుత్వం, పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వ్యవహరించిన తీరు సరిగా లేదని ఆరోపించారు. మే 16వ తేదీనే బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిందని... నిందితుడు ఎవరో, ఏం చేశాడో వివరించినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. నిందితుడు ముందస్తు బెయిల్ తెచ్చుకునే వరకు కూడా అతన్ని అరెస్ట్ చేయకుండా కాలయాపన చేశారని మండిపడ్డారు. ఎల్‌బీ నగర్ పోక్సో కోర్టు ఇచ్చిన బెయిల్ ఆర్డర్‌ను తాను పరిశీలించానని, అందులో చనిపోయిన బాలిక సోదరుడు బెయిల్‌ను వ్యతిరేకించినట్లు ఉందని ప్రవీణ్ కుమార్ చెప్పారు. కానీ, అసలు ఆ బాలికకు అన్నే లేదని, కేవలం ఒక అక్క మాత్రమే ఉందని పేర్కొంటూ.. లేని అన్న వచ్చి బెయిల్ వద్దని ఎలా చెబుతాడని ప్రశ్నించారు. పోక్సో రూల్స్ 2020 ప్రకారం నిందితుడు బెయిల్‌కు దరఖాస్తు చేసుకుంటే బాధితులకు నోటీసు ఇవ్వాలి. కానీ ఇక్కడ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్న వ్యక్తి కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి గౌడ్ అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకుడి వల్లే షాబాద్ పోక్సో నిందితుడు రాజ్ కుమార్‌కు బెయిల్ వచ్చిందని, ఇలాంటి వారికి పీపీ పోస్టులు ఇస్తే మహిళలకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చడానికి వెళుతున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, ఇదే ఉత్సాహం నిందితులను అరెస్ట్ చేయడంలో ఎందుకు చూపించడం లేదని నిలదీశారు.

## కేంద్రమంత్రి కుమారస్వామితో కేటీఆర్ భేటీ.. కీలక విజ్ఞప్తి



తెలంగాణలోని ఆదిలాబాద్‌లో గత కొన్నేళ్లుగా మూతపడి ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కర్మాగారాన్ని తక్షణమే పునరుద్ధరించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమైన ఆయన, ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. కేటీఆర్‌తో పాటు సీసీఐ సాధన సమితి ప్రతినిధులు, రైతులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జోగు రామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తదితరులతో కూడిన ప్రతినిధి బృందం కేంద్రమంత్రిని కలిసింది. ఈ ప్లాంట్ పునరుద్ధరణ ద్వారా వెనుకబడిన ఆదిలాబాద్ ప్రాంతం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, తద్వారా ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని కేటీఆర్ వివరించారు. దాదాపు 2,300 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్లాంట్‌కు ఏటా 4 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉందని, సుమారు 100 ఏళ్లకు సరిపడా సున్నపురాయి నిల్వలు అక్కడ ఉన్నాయని కేటీఆర్ గుర్తుచేశారు. ఇంతటి విలువైన ప్రభుత్వ ఆస్తి నిరుపయోగంగా మారి తుప్పు పట్టకుండా కాపాడాలని ఆయన కోరారు. సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడితో అక్కడ అత్యాధునిక ప్లాంట్‌ను ఏర్పాటు చేయవచ్చని ప్రతిపాదించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.250 కోట్ల చొప్పున 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్' అందిస్తే, ప్లాంట్ కార్యకలాపాలను పునఃప్రారంభించవచ్చని కేటీఆర్ సూచించారు. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 6,000 మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కేటీఆర్ విన్నపంపై కేంద్రమంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు అందించిన తరహాలోనే ఇక్కడి ప్లాంట్‌కు కూడా మద్దతు ఇవ్వాలని, లేనిపక్షంలో ఫ్యాక్టరీని తెరిపించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

**మీడియాతో మాట్లాడిన కేటీఆర్**

ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పోరాటం, ఆందోళన తెలంగాణ ప్రయోజనాల కోసమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగతంగా తనకు ఎలాంటి ద్వేషం లేదని, అయితే ఆయన తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను మాత్రమే తాము ప్రశ్నిస్తున్నామని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్లించడంలో రేవంత్ రెడ్డి అందెవేసిన చేయి అని, ఆ విద్యలో ఆయన ఇప్పటికే నాలుగైదు పీహెచ్‌డీలు చేశారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 31 నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ తమ పార్టీనే లక్ష్యంగా చేసుకోవడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పార్టీ అని వ్యాఖ్యానిస్తున్న ముఖ్యమంత్రి, మరి మళ్లీ తమ పార్టీనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని, దీనిపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం కావాలనే రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి 76 పర్యాయాలు ఢిల్లీకి వెళ్లినా, రాష్ట్రానికి కనీసం 76 పైసలైనా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ సహా పలు అంశాల్లో ఆధారాలు లేకుండా తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# ఓటరు నమోదుకు మరో పది రోజులే..

## గడువులోపు ఎన్యూమరేషన్ పూర్తి చేయాలి : కనుకుంట్ల రంజిత్ కుమార్

వరంగల్, జులై 15 హైదరాబాద్ ఎస్టేట్:
రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి అర్హ ఓటరు గడువులోపు ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కనుకుంట్ల రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్150వ పోలింగ్ బూత్ వద్ద కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను ఆయన దగ్గరుండి పరిశీలించి, ఫారాల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటరు నమోదుకు మరో పది రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నందున చివరి వరకు వేచి చూడకుండా ప్రతి అర్హ ఓటరు వెంటనే ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారమని, ప్రతి పౌరుడు తన ఓటు వివరాలను ధ్రువీకరించి నమోదు ప్రక్రియను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. 150వ పోలింగ్ బూత్ పరిధిలో మొత్తం 1,366 మంది ఓటర్లకు గాను ఇప్పటికే 900కు పైగా ఎన్యూమరేషన్ ఫారాలు స్వీకరించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన బీఎల్వో రవళి, బీఎల్ఏ తమ్మిశెట్టి క్రాంతి కుమార్లను ప్రత్యేకంగా అభినందించారు. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మిగిలిన ఓటర్లందరూ నిర్లక్ష్యం చేయకుండా తమ ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే సమర్పించి ఓటు హక్కును కాపాడుకోవాలని కనుకుంట్ల రంజిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.



# సమాజ సేవకు చిరునామా..

## రెవ. డా. పల్లెపాడు డేవిడ్ దామోదర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

గీసుగొండ, జులై 15 హైదరాబాద్ ఎస్టేట్:
సమాజ సేవ, వినియోగదారుల హక్కుల పరిరక్షణ, యువజన చైతన్యం, ఆధ్యాత్మిక సేవల రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ సామాజిక సేవకులు రెవ. డా. పల్లెపాడు డేవిడ్ దామోదర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గీసుగొండ మండల పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గీసుగొండ మండల పాస్టర్స్ కమిటీ చైర్మన్ రెవ. సైదా నాయక్, అధ్యక్షుడు రెవ. బి. రూపస్, సలహాదారు రెవ. కె. విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ రెవ. టి. చక్రపాణి, గొర్రెకుంట మాజీ ఎంపీటీసీ పోలెపాక సుమన్, పాస్టర్లు జన్ను కృపాదానం, జన్ను పాల్, శ్రీనివాస్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ, రెవ. డా. డేవిడ్ దామోదర్ కన్స్యూమర్ కో–ఆర్డినేషన్ కౌన్సిల్‌సౌత్ ఇండియా చైర్మన్, కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా సేవలందిస్తూ వినియోగదారుల హక్కుల పరిరక్షణలో విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, యాంటీ టొబాకో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, జిల్లా వినియోగదారుల పరిరక్షణ మండలి, జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ తదితర ప్రజాప్రయోజన కమిటీల్లో సభ్యునిగా సమాజహితానికి నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు. సామాజిక న్యాయం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ, యువతలో సేవా స్ఫూర్తి పెంపొందించడం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు అండగా నిలవడం వంటి రంగాల్లో ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అదే విధంగా క్రీస్తు సువార్తను దేశ, విదేశాల్లో ప్రకటిస్తూ ఆధ్యాత్మిక విలువలను విస్తరింపజేస్తున్న సేవలను ప్రశంసించారు. రెవ. డా. పల్లెపాడు డేవిడ్ దామోదర్ ప్రజాసేవ, ఆధ్యాత్మిక సేవల్లో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వినతి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన జేఎస్ఎస్ రాష్ట్ర కమిటీ

హైదరాబాద్, జూలై 15 హైదరాబాద్ ఎస్టేట్:
రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సంక్షేమ, వృత్తిపరమైన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జేఎస్ఎస్) రాష్ట్ర కమిటీ బుధవారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జేఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చీకట్ల శ్రీనివాస్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. గుర్తింపు కార్డుల జారీ, జర్నలిస్టుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, గృహ స్థలాల కేటాయింపు, వృత్తిపరమైన భద్రత, సంక్షేమ పథకాల సమర్థ అమలు, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా నిలుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వృత్తి నిర్వహణలో పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారని జేఎస్ఎస్ నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని కోరారు. జేఎస్ఎస్ ప్రతినిధులు వినిపించిన సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఓర్పుగా ఆలకించి, వాటిని పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సాధ్యమైన మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం



నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చీకట్ల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు, పలువురు జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

# షాబాద్ ఘటనపై సమగ్ర విచారణకు డిమాండ్

## బాధ్యులపై కఠిన చర్యలు.. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని చాపర్తి కుమార్ గాడ్గే

షాబాద్, జులై 15 హైదరాబాద్ ఎస్టేట్:
షాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఆరుగురు హత్యల ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతులకు నివాళులర్పించిన ఆయన, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ నిర్వహించి బాధ్యత నిర్ధారణ అయిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళల భద్రత, ప్రజల రక్షణకు సంబంధించిన వ్యవస్థలను మరింత బలోపేతం చేసి, ఫిర్యాదులపై వేగంగా స్పందించే విధానాన్ని పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేరానికి పాల్పడిన వారిపై చట్టం నిర్దేశించిన మేరకు కఠిన శిక్షలు అమలు చేయాలని, కేసు దర్యాప్తు పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని కోరారు. ఈ ఘటనలో అనాథగా మిగిలిన వికలాంగ బాలికకు ప్రభుత్వం తక్షణ రక్షణ, పునరావాసం, విద్య, వైద్య సదుపాయాలు కల్పించి అన్ని విధాలా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం, భద్రత కల్పించాలని కోరారు. రజకులపై జరుగుతున్న దాడులు, హత్యలు వంటి ఘటనలను అరికట్టేందుకు సమర్థవంతమైన రక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రత్యేక రక్షణ చట్టంపై ప్రభుత్వం ఆలోచించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, పోలీసు వ్యవస్థ సమన్వయంతో పనిచేసి ప్రజల్లో భద్రతా భావాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి సీఈఓ పోశాల సరస్వతి గౌడ్, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సట్ల శోభ, గడ్డం మల్లేశం, రాము, చిట్యాల రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ



ఫైనల్ కాపీ ప్రధాన తెలుగు దినపత్రికల జిల్లా డెస్క్ శైలిని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. ఇందులో నిర్ధారణ కాని అంశాలను వాస్తవాలుగా కాకుండా సంబంధిత వ్యక్తి చేసిన వ్యాఖ్యలు, డిమాండ్ల రూపంలో మాత్రమే పొందుపరిచాం. భాషను సంక్షిప్తంగా, స్పష్టంగా ఉంచి, వార్తా విలువను కాపాడేలా శుద్ధి చేశాం.

# మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కేఎల్ఆర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి నా కోళ్లపడకల్ సర్పంచ్ చెంపంగి ప్రవీణ్



హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రవీణ్ రెడ్డి కృష్ణ చారి జూలై 15 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల్ కోళ్ల పడకల్ నుండి ఎస్ బి పల్లి వెళ్లే రోడ్డు వేసిన సందర్భంగా కె.ఎల్.ఆర్ మూడో వార్డు సభ్యులు సవమొల్ల స్వప్న రమేష్ తో కలిసి, మన కోళ్లపడకల్ గ్రామంలో ఉన్న వివిధ రకాల సమస్యలను అనగా ముఖ్యంగా నీటి సరఫరా కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి గ్రామ పంచాయతీ పరిధిలోని నీటి కొరత లేకుండా చూడాలి అని కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది,అతి త్వరలో పెండింగ్లో ఉన్న పనులను అండర్ డ్రైనేజ్ మరియు జజ రోడ్లులకు నిధులు మంజూరు చేయాలి అని కోరడం జరిగింది, సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో ఇంకా నిధులు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చిన కే ఎల్ ఆర్ కి ధన్యవాదాలు గ్రామ అబివృద్ధి కోసం నిరంతరం అండగా ఉన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
మీ... కోళ్ళపడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్

# ఓటు హక్కు కాపాడుకోవాలి సర్పంచ్ తుమ్మటి ఆండాలు కృష్ణ యాదవ్



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 15
రంగారెడ్డి జిల్లా మహేశ్వరంమండలం కేంద్రాలలో నీ తుమ్మలూర్ గ్రామంలో సర్పంచ్ తుమ్మటి ఆండాలు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ సార్ కార్యక్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు అర్హులైన ఓటర్ల పేరు జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు వ్యవహరించాలని రాజకీయ పక్షపాతం లేకుండా సవరణ ప్రక్రియను నిర్వహించాలని కోరారు ప్రతి గ్రామంలో వాడు బూతు స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి వారి పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరి గా పరిశీలించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ప్రజాస్వామ్యంలో బలోపేతానికి ప్రతి అరుహుడి ఓటు కీలకమని అందరూ తమ ఓటు హక్కును పరిశీలించుకోవాలని తుమ్మటి ఆండాలు కృష్ణ యాదవ్ కోరారు

# కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో 'పోలీస్ అక్క' అవగాహన సదస్సు

## మద్దిరాల పోలీస్ అక్కగా మహిళా పోలీస్ అధికారి ప్రియాంక..




హైదరాబాద్ ఎ స్టేట్ మద్దిరాల (ప్రతినిధి )
సూర్యాపేట జిల్లా పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు పోలీస్ అక్క ప్రత్యేక అవగాహన సదస్సు ఎస్ ఐ వీరన్న నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, 'పోలీస్ అక్క' మహిళా పోలీస్ కానిస్టేబుల్ ప్రియాంక ను ఈ కార్యక్రమానికి నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ఎస్ ఐ మాట్లాడుతూ మహిళా సాధికారత ప్రాధాన్యతను వివరించారు. పోలీసులు ఎల్లప్పుడూ మహిళలకు, బాలికలకు స్నేహపూర్వకంగా, అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. వేధింపులు, ఇతర సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా పోలీసులను ఎలా ఆశ్రయించాలో తెలియజేశారు. మహిళా సమస్యల పరిష్కారంలో కౌన్సెలింగ్, సరైన మార్గదర్శకత్వం (గైడెన్స్) ద్వారా పోలీసులు తీసుకునే అనుకూల విధానాలను విద్యార్థినులకు వివరించారు. విద్యార్థినులు చదువుతో పాటు తమ హక్కులు, రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తేజ శ్రీ, పోలీస్ సిబ్బంది ప్రియాంక, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు కాపాడుకోవాలి సర్పంచ్ తుమ్మటి ఆండాలు కృష్ణ యాదవ్



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 15
రంగారెడ్డి జిల్లా మహేశ్వరంమండలం కేంద్రాలలో నీ తుమ్మలూర్ గ్రామంలో సర్పంచ్ తుమ్మటి ఆండాలు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ సార్ కార్యక్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు అర్హులైన ఓటర్ల పేరు జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు వ్యవహరించాలని రాజకీయ పక్షపాతం లేకుండా సవరణ ప్రక్రియను నిర్వహించాలని కోరారు ప్రతి గ్రామంలో వాడు బూతు స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి వారి పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరి గా పరిశీలించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ప్రజాస్వామ్యంలో బలోపేతానికి ప్రతి అరుహుడి ఓటు కీలకమని అందరూ తమ ఓటు హక్కును పరిశీలించుకోవాలని తుమ్మటి ఆండాలు కృష్ణ యాదవ్ కోరారు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
16 గురువారం జూలై 2026

# నల్లబెల్లిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## 122 మందికి గుండె, కంటి, రక్తపోటు, మధుమేహ పరీక్షలు

## శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్




వర్ధన్నపేట, జూలై 15 హైదరాబాద్ ఎస్టేట్:
ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నల్లబెల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మెడికవర్ ఆసుపత్రి, శరత్ ఆసుపత్రిల ఆధ్వర్యంలో, ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 122 మందికి ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు, ఈసీజీ, రక్తపోటు, మధుమేహ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలోని బీసీఐ కాటన్ ప్రాజెక్టు పరిధిలో రైతులు, యువకులు, మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణుల వైద్య సేవలను చేరువ చేయడంలో మెడికవర్, శరత్ ఆసుపత్రులు, ప్రజ్వల్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. శిబిరంలో 122 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య బృందాన్ని, కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల దేవేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి హుస్సేన్, వార్డు సభ్యులు బిర్రు సుధాకర్, బిర్రు సవిత, ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు కందికట్ల స్కైలాబ్ బాబు, సీనియర్ సామాజిక కార్యకర్త గడ్డం యాకయ్య, గ్రామ పెద్దలు, రైతులు, యువకులు, మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన దాస్యం వినయ్ భాస్కర్



వరంగల్, జూలై 15 హైదరాబాద్ ఎస్టేట్:
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 30, 31 డివిజన్లలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), రాజకీయ పార్టీ తరపున నియమితులైన బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు రాజ్‌కుమార్, రామ్మూర్తి, గండ్రకోట రాకేష్ యాదవ్, తక్కళ్లపల్లి వినీల్ రావు, పస్తం అనిల్, జూకంటి రాము, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్‌పోర్ట్‌పై సీఎం చొరవకు పాలాభిషేకం

## హనుమకొండ డీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



హనుమకొండ, జులై 15 హైదరాబాద్ ఎస్టేట్:
వరంగల్ (మామునూరు) విమానాశ్రయ అభివృద్ధి ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చిత్రపటానికి డీసీసీ కార్యాలయంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, మామునూరు విమానాశ్రయ అభివృద్ధి వరంగల్‌తో పాటు ఉత్తర తెలంగాణ ఆర్థిక, పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాంత అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్, మండల అధ్యక్షులు, ఆర్‌జీపీఆర్ఎస్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత




హైదరాబాద్ ఎస్టేట్ అడ్డగూడూర్
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని వెల్దేవి గ్రామానికి చెందిన కోటమర్తి సోమయ్యం/శీ నరసయ్య అనారోగ్య కారణంతో ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దేవి కాంటెస్ట్ సర్పంచ్ నిమ్మల శ్రీను గౌడ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం సోమయ్య, వార్డు మెంబర్ కన్నెబోయిన సత్తయ్య, మండల నాయకులు పిల్లి గంగయ్య, బోడ వెంకన్న, లోడే రవి, యాదగిరి, గోలి నర్సింహా, చిలుకూరి అర్జున్,కోటమర్తి రాములు,(మెకానిక్ )నిమ్మల నరేష్,బోడ గణేష్,చిలుకూరి నరసయ్య,కోటమర్తి రాములు, రాచకొండ సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.







వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, IPS గారు నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో యూ.ఐ. (UI), లాంగ్ పెండింగ్, అరెస్ట్ పెండింగ్, పోక్సో, ఎఫ్ఎస్‌ఎల్ (ఫీూా) పెండింగ్ నివేదికలు, గ్రేవ్ యూ.ఐ. కేసులు, ఎన్ఫోర్స్‌మెంట్ చర్యలు, రోడ్డు ప్రమాదాలు, మిస్సింగ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, సీసీటీఎన్ఎస్ (CCTNS), ఈ-సాక్ష్య (e`Sakshya), సీసీటీవీ ఏర్పాటు, స్టేషన్ రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్‌లోని పెండింగ్ కేసుల పురోగతిని పరిశీలించిన ఎస్పీ గారు, దర్యాప్తు అధికారులు ఆలస్యం లేకుండా నాణ్యమైన విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఫోరెన్సిక్ నివేదికలు, సీసీటీవీ ఫుటేజ్, డిజిటల్ సాక్ష్యాలు, సాంకేతిక విశ్లేషణ వంటి ఆధునిక దర్యాప్తు పద్ధతులను వినియోగించి బలమైన సాక్ష్యాధారాలతో కేసులను కోర్టులో ప్రవేశపెట్టాలని సూచించారు.మహిళలు, చిన్నారులపై నేరాలు, పోక్సో, అత్యాచార, హత్య కేసులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అరెస్ట్ పెండింగ్ కేసుల్లో నిందితులను త్వరగా అరెస్ట్ చేసి, లాంగ్ పెండింగ్ కేసులను ప్రత్యేక కార్యాచరణతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.మూఢనమ్మకాల పేరుతో జరిగే బాణామతి, చేతబడి వంటి చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బ్యాంకులు, ఏటీఎంలు, బంగారం దుకాణాలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచి ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టాలని సూచించారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి కరెంట్ ప్రవహింపజేయడం వల్ల మానవ ప్రాణాలు, వన్యప్రాణులకు ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో అలాంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. PDS బియ్యం అక్రమ రవాణా, గంజాయి, మాదకద్రవ్యాలు, అక్రమ ఇసుక రవాణా, గేమింగ్/జూదం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్‌లోడ్ వాహనాలపై నిరంతర ఎన్ఫోర్స్‌మెంట్ కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో జజుచీూ, వ-ఘుఎంష్ట్రఘు అప్‌డేట్లు, కేసు డాక్యుమెంటేషన్‌ను సకాలంలో పూర్తి చేసి, స్టేషన్‌లను ప్రజలకు అనుకూలంగా నిర్వహించాలని సూచించారు."వికారాబాద్ రక్షణ నేత్రం" ద్వారా జిల్లాలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటును మరింత విస్తరించాలని, "వికారాబాద్ సురక్ష మిత్ర" కార్యక్రమం ద్వారా డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, మహిళా-శిశు భద్రత, రోడ్డు భద్రతపై గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.సమీక్షా సమావేశంలో భాగంగా చీఖూా, హత్య, పోక్సో, అత్యాచార, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ/ఎస్టీ చట్టం కింద నమోదయ్యే కేసుల దర్యాప్తు, సాక్ష్యాల సేకరణ, కేసు డాక్యుమెంటేషన్, కోర్టు విచారణ విధానాలపై పోలీసు అధికారులకు పిపిటి ల ద్వారా ప్రత్యేక శిక్షణ కూడా నిర్వహించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు శ్రీనివాస్ (డీటీసీ), జనయ్య (డీసీఆర్‌బీ), అంజయ్య (వికారాబాద్), ఎన్. యాదయ్య (తాండూరు), శ్రీనివాస్ (పరిగి), జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, డీసీఆర్‌బీ, వివిధ విభాగాల అధికారులు, దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగాలన్నది మా కల మా లక్ష్యం సీఎం రేవంత్ రెడ్డి

## అమెజాన్ వెబ్ సర్వీ సెస్ ఆధ్వర్యంలో భారత్ ఫ్యూచర్ సిటీలో మంత్రులతో కలిసి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి






( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణచారి జులై 15:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో భారత్ ఫ్యూచర్ సిటీ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ....2034 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే దిశగా తెలంగాణ ప్రయాణం ప్రారంభమైందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రపంచంలోనే ఒక అద్భుతమైన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మించాలన్న సంకల్పానికి అమెజాన్ నెలకొల్పుతున్న డేటా సెంటర్ తొలి మెట్టుగా నిలుస్తుందని అభివర్ణించారు.అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మించనున్న డేటా సెంటర్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో పాటు ఇతర ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. దేశంలోనే ఒక అభివృద్ధి చెందిన మోడల్ రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడంలో అమెజాన్ భాగస్వామిగా నిలిచి 2034 నాటికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఏ దిశగా అయితే భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని సంకల్పించామో, అమెజాన్ నిర్మిస్తున్న దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఈ ప్రాంతంలో రాబోయే పరిశ్రమలకు ప్రోత్సాహకరంగా నిలుస్తుందని అన్నారు."భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే ఫార్చ్యూన్ 500 కంపెనీల పెట్టుబడులను ఆహ్వానించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు. ఆ ప్రయత్నంలో భాగంగానే 108 దేశాలకు చెందిన ప్రతినిధులు, 3 వేలకు పైగా కార్పొరేట్ దిగ్గజాలను ఆహ్వానించి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఇక్కడ నిర్వహించాం. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగాలన్నది మా కల. మా లక్ష్యం. దేశంలో 2.5 శాతం జనాభా ఉన్న తెలంగాణ ప్రస్తుతం దేశ జీడీపీకి 5 శాతం మేరకు తోడ్పాటును అందిస్తోందని, 2047 నాటికి 10 శాతం మేరకు అందించాలన్నది మా లక్ష్యం.లక్ష్యం నెరవేరాలంటే అందుకు పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉద్యోగావకాశాల కల్పన అవసరం. ఆ దిశగా లక్ష్యాలను నిర్దేశించుకుని తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం. ఈ విజన్ రూపకల్పనలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు జాతీయ, అంతర్జాతీయ నిపుణుల సహకారం తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. "పెట్టుబడిదారుల్లో విశ్వాసం కల్పించడానికి సింగిల్ విండో పద్ధతిలో అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. 2025 డిసెంబర్‌లో రూపొందించిన పాలసీ మేరకు ఇప్పుడు అమెజాన్‌కు భూమి కేటాయించి ప్రభుత్వం చెప్పింది చేస్తుంది. 2034 లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రయాణం మొదలైంది.
వచ్చే 14 ఏండ్లలో 7 బిలియన్ డాలర్లను అమెజాన్ పెట్టుబడులు పెడుతోంది. ప్రభుత్వ సంకల్పం నెరవేరే దిశగా 1 లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టాలి. అందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాలుగా అమెజాన్‌కు సహకరిస్తుంది. ఏది కావాలన్నా సమకూర్చుతాం. పెట్టుబడులపై ప్రతి నెలా సమీక్షిస్తాను" అని హామీ ఇచ్చారు."ఒక లక్ష్యం నిర్దేశించుకున్న తర్వాత పాలసీలో పెరాలసిస్ రాకూడదు. అందుకే పెట్టుబడుల కోసం స్పష్టమైన పాలసీలు తెచ్చాం. టూరిజం, మెడికల్, స్పోర్ట్స్ పాలసీలు తెచ్చాం. అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపించాలన్న ఆలోచనతోనే ఈ పాలసీలు తెచ్చాం.మా లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు, యంత్రాంగం కార్యోన్ముఖులై పనిచేస్తున్నారు. అమెజాన్ డేటా సెంటర్ తొలి మెట్టుగా పనిచేస్తుంది" అని చెప్పారు.తెలంగాణ విజన్ మేరకు రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి ఆ దిశగా కార్యక్రమాలు చేపట్టాం. ఓఆర్ఆర్ లోపలి భాగం హైదరాబాద్ మహానగరంలో 1.34 కోట్ల జనాభా జీనవ స్థితిగతులను మెరుగుపరచడానికి, కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడానికి నగరంలోని కాలుష్య కారక పరిశ్రమలను బయటి ప్రాంతానికి తరలిస్తున్నాం.
మూసీ నది ప్రక్షాళన చేపట్టాం. కాలుష్యాన్ని తగ్గించడానికి డీజిల్ ఇంధనంతో నడిచే 3 వేల ఆర్టీసీ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను సమకూర్చుతున్నాం. నగరంలో డీజిల్‌తో నడుస్తున్న 2 లక్షల ఆటోలను రెట్రోఫిట్టింగ్ ద్వారా మార్చడమే కాకుండా ఈవీలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వానికి ఏటా రూ. 1500 కోట్లు ఆదాయం కోల్పోతున్నప్పటికీ ఈవీలకు జీరో టాక్స్ అమలు చేస్తున్నాం. కాలుష్యం, వరదల వంటి ఢిల్లీ, ముంబయ్, బెంగళూరు, చెన్నై లాంటి మహానగరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌కు అలాంటి దుస్థితి రాకూడదని ప్రణాళికలు సిద్ధం చేశాం. కోర్ అర్బన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్‌గా, ఓఆర్ఆర్ అవతలి ప్రాంతం నుంచి రీజినల్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం పెరి అర్బన్ ఏరియాలో మాన్యుఫాక్చరింగ్ జోన్‌గా నిర్దేశించాం.." అని తెలిపారు.ఈ ప్రాంతంలో అవసరాలకు తగినట్టుగా విద్యుత్, నీరు, భూమి, సాంకేతిక నైపుణ్యం కలిగిన యువతను సిద్ధం చేస్తే చైనాతో పోటీ పడటానికి వీలుగా మారుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు బయటి ప్రాంతం రూరల్ అగ్రికల్చర్ ఎకానమీని వృద్ధి చేయాలని సంకల్పించాం. ఇది మా విజన్. మా కమిట్‌మెంట్. మా డ్రీమ్.మా విజన్ సాధనలో రైతుల త్యాగం ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుంది. అభివృద్ధి కోసం భూములు ఇస్తున్న రైతులకు మరింత నష్టపరిహారాన్ని పెంచి గౌరవించాలి. వారికి మరింత భరోసా, వారిలో విశ్వాసం కల్పించాల్సి ఉంది" అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, అమెజాన్ ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను పరామర్శిస్తున్న బొక్క నరసింహారెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 15
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల్ నేదునూరు గ్రామం లోస్థానిక గ్రామస్థులతో కలిసి పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు బొక్క నర్సింహారెడ్డి . మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని, పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. ప్రకృతి విపత్తుల కారణంగా నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుర్తించి, పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీటి సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా నిలిచి, వారికి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతు కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి, వెంటనే స్పందించడం అత్యంత అవసరమని బొక్క నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లబోలు నరసింహారెడ్డి



సోమరాజు వెంకటేష్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు ఇంద్రకంటి రవీందర్ గౌడ్ బాలరాజ్ యాదవ్ మాసన్న గారి వెంకట్ రెడ్డి శ్రీశైలం వరుణ్ ప్రవీణ్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా జీలకర చంద్రమౌళి ఎన్నిక



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల( ప్రతినిధి ) లయన్స్ క్లబ్ సభ్యులు సేవ దృక్పథం కలిగి ఉండి పేద వర్గాల ప్రజలకు సేవలు చేయాలని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్స్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ యానాల మోహన్ రెడ్డి గారు అన్నారు బుధవారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మద్దిరాల రెండవ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన ప్రజలకు విద్యార్థులకు సేవలు అందించాలని ఆయన అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాలు ఉచిత డయాబెటిస్ శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. పేద వర్గాల విద్యార్థులకు నోటుబుక్కులు పెన్సిళ్లు అందించాలని ఆయన కోరారు మద్దిరాల లయన్స్ క్లబ్ సభ్యులు సమాజసేవలో మంచి గుర్తింపునితీసుకురావాలనిఆయనఆకాంక్షించారు. మద్దిరాల లయన్స్ క్లబ్ చరిత్రలో గుర్తింపు ఉండిపోయేలా సేవలను అందించాలని కోరారు

ఈ కార్యక్రమంలో ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా ఫస్ట్ వీడి జి సతీష్ కుమార్ కోడె, ఇండక్షన్ ఆఫీసర్ గా సెకండ్ వి డి జి గుడిపూడి వెంకటేశ్వరరావు కంటి ఆసుపత్రి సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్, రీజియన్ చైర్ పర్సన్ శ్యాంప్రసాద్ తోట, జోన్ చైర్ పర్సన్ పాలవరపు సంతోష్ ఎక్స్ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి మాజీ అధ్యక్షులు దుగ్యాల రవీందర్రావు మాజీ సెక్రటరీ రేసు వెంకన్న నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్షులు జిలకర చంద్రమౌళి సెక్రటరీ తౌనుకునూరి అశోక్ కోశాధికారి బెడి ద వెంకన్నతదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల బాధ్యతను అప్పజెప్పినందుకు నా వంతు కర్తవ్యాన్ని మండల ప్రజలకు వినియోగిస్తానని రాష్ట్రస్థాయిలో మద్దిరాల మండల లైన్స్ క్లబ్బును ముందంజలో ఉంచుతానని వారన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సాలువతో సన్మానం చేయడం జరిగింది మద్దిరాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా జిలకర చంద్రమౌళి

కార్యదర్శిగా తౌనుకునూరి అశోక్

కోశాధికారిగా బెడిద వెంకన్న

మొదటి వైస్ ప్రెసిడెంట్ గా రేసు వెంకన్న,ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ గా దుగ్యాల రవీందర్రావు, జిఎంటి మూరగుండ్ల సోమయ్య జిఈటి తల్లాడ శ్రీనివాస్, జీఎస్టీ నెల్లుట్ల రమేష్ ఎన్నికైనట్లు శ్యాం ప్రసాద్ తెలిపారు.

# జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడికి సన్మానం

## సిలువేరు శ్రీనివాస్‌ను అభినందించిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్, జులై 15 హైదరాబాద్ ఎస్టేట్:

వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన సిలువేరు శ్రీనివాస్‌కు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంటలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతంతో పాటు ఎస్సీ వర్గాల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మరింత చేరువయ్యేలా సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు జన్ను నర్సయ్య, భాను విజయరావు, మంద బాబురావు, ఎల్. సాల్మన్, ఎల్. సంజీవరావు, బైరపాక ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొని సిలువేరు శ్రీనివాస్‌ను అభినందించారు.

# తన కూతుర్లను వేధిస్తున్నాడని యువకుడ్ని దారుణంగా హత్య చేసిన తండ్రి.

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి తిరిగి అశోక్ జూలై 15

హైదరాబాదులోని మాదాపూర్ లో ధారణ హత్య జరిగింది. తన కూతుర్లను వేధిస్తున్నాడని ఓ తండ్రి మరో వ్యక్తితో కలిసి యువకుడిని కత్తితో నరికి హత్య చేసిన ఘటన కలకలం రేపింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిన్నపల్లి భాస్కర్ (31) గతంలో తన స్వగ్రామానికి చెందిన ఇద్దరు యువతలను (అక్కా చెల్లెళ్లను) ప్రేమ పేరుతో వేధించాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు గతంలో వరంగల్ మహిళా పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పోలీసులు భాస్కర్ ను పిలిపించి కౌన్సిలింగ్ సైతం ఇచ్చారు. అయినా అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు యువతలపై వరుస వేధింపులు పెరిగిపోవడంతో బాధితురాలు తండ్రి రాజు భాస్కర్ కు ఫోన్ చేసి ప్రవర్తన మార్చుకోవాలని మందలిచ్చినట్లు సమాచారం. భాస్కరు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా దమ్ముంటే హైదరాబాదుకు రండి చూసుకుందాం అంటూ సవాల్ విసిరినట్టు తెలిసింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన రాజు ఎలాగైనా భాస్కర్ కు బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

వరంగల్ నుంచి తన బంధువు కుమార్ స్వామితో కలిసి హైదరాబాదుకు చేరుకున్న రాజు నిన్న అర్ధరాత్రి నేరుగా మాదాపూర్ అరుణోదయ కాలనీలోని రామేశ్వరం కేఫ్ వద్దకు వచ్చాడు. అక్కడే భాస్కర్ ను అడ్డుకొని వెంట తెచ్చుకున్న కత్తులతో తల



మృతుడు భాస్కర్

శరీర భాగాలపై దాడి చేయడంతో భాస్కర్ అక్కడికక్కడే చనిపోయాడు. హత్య చేసిన తర్వాత నిందితుడు రాజు కుమారస్వామి నేరుగా మాదాపూర్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయారు

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.47,500 జరిమానా




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 15:-

ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఏడుగురితో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన మరో నలుగురిని గుర్తించి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం కోర్టు మొత్తం రూ.47,500 జరిమానా విధించింది. అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడిపిన ఇబ్రహీంపట్నానికి చెందిన బి. మల్లేష్‌కు జరిమానాతో పాటు ఒక రోజు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం జంక్షన్‌లో ఆయనతో ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహింపజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో సీహెచ్. జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను రోడ్లపైకి తీసుకురావద్దని, మైనర్లకు వాహనాలు అప్పగించకూడదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.

# ఐదు గ్రామాలకు రూ.9 కోట్ల రోడ్ల వరం.. ప్రజలకు కాంగ్రెస్ హామీ నెరవేర్పు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 15:-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. మంచాల, యాచారం మండలాల పరిధిలోని రంగాపూర్, చీదేడు, దాత్‌పల్లి, నల్లవెల్లి, మాల్ గ్రామాలను కలుపుతూ సుమారు రూ.9 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక రహదారుల పనులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం ప్రజల సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించిన ఆయన,



నిర్మాణాల్లో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ రహదారులు పూర్తయితే ఐదు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడి, వ్యవసాయం, విద్య, వైద్యం,



వ్యాపార రంగాలకు కొత్త ఊపు వస్తుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తోందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు.

# ఫ్యూచర్ సిటీ రైతులకు ప్రభుత్వం అండ

## పరిహారం పెంపుపై సీఎం సానుకూల స్పందన




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 15:-

రంగారెడ్డి జిల్లా: ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా రైతుల సమస్యలను ప్రస్తావించారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుతం ప్రకటించిన పరిహారాన్ని పెంచాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి రైతులు చేసిన త్యాగం ఎంతో విలువైనదని కొనియాడారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూములు ఇచ్చిన కుటుంబాల పిల్లలకు పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశాన్ని కూడా ప్రాధాన్యంగా పరిగణించాలని సూచించారు. రైతుల్లో ఉన్న సందేహాలు, ఆందోళనలను నివృత్తి చేసి వారికి ప్రభుత్వంపై విశ్వాసం కల్పించాలని మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించారు. సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# భారత్ గౌరవ్ సమ్మాన్2026 నామినేషన్లకు ఆహ్వానం

## భారత్ గౌరవ్ సమ్మాన్2026కు నామినేషన్ల ప్రారంభం

## విశిష్ట సేవలకు జాతీయ స్థాయి అవార్డుల పిలుపు

## గౌరవ డాక్టరేట్ సహా పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాల ప్రదానం

## ప్రతిభను గుర్తించే మహా వేదిక సిద్ధం

## ఆగస్టు 30 వరకు దరఖాస్తులకు అవకాశం

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రదినిధి

సామాజిక బాధ్యత, విద్య, జర్నలిజం, సాంస్కృతిక, కళా, సాహిత్య, వైద్య, సామాజిక సేవ తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను సత్కరించేందుకు "భారత్ గౌరవ్ సమ్మాన్2026 & సమ్మిట్" పేరుతో ప్రతిష్ఠాత్మక అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

ఈ కార్యక్రమాన్ని ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ( ఎన్ జి ఓ ) మరియు పీస్ ఆఫ్ ఇండియా ( ఎన్ జి ఓ ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

ఈ వేడుకలో గౌరవ డాక్టరేట్, ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు, నారి శక్తి అవార్డు, సేవా రత్న, ప్రైడ్ ఆఫ్ భారత్, నంది అవార్డు, గ్లోబల్ అవార్డులు తదితర విభాగాల్లో ప్రతిభావంతులను ఎంపిక చేసి ఘనంగా సత్కరించనున్నారు.

అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ 2026 జూలై 9 నుంచి ప్రారంభమై 2026 ఆగస్టు 25 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ వివరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని కోరారు.

కార్యక్రమానికి లయన్ డా. అకుల రమేష్ నాయకత్వం వహిస్తున్నారు. ఆయన స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ( ఎన్ జి ఓ ) వ్యవస్థాపకుడు & చైర్మన్గా సేవలందిస్తున్నారు. అలాగే 2018లో ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడంతో పాటు, తెలంగాణ వినియోగదారుల మండలి ప్రధాన కార్యదర్శి, జాతీయ మానవ హక్కుల బోర్డు కమిటీ సభ్యుడు, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యుడు, పీస్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటి పలు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం తెలంగాణ సారస్వత పరిషత్, కింగ్ కోటి, తిలక్ రోడ్, బొగ్గులకుంట, హైదరాబాద్ 500001లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

మరిన్ని వివరాలు, నామినేషన్లు మరియు నమోదు




కోసం 8297726613, 9010177845 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఓటరు నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పీసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ అన్సారీ



కోదాడ: జులై 15 ( హైదరాబాద్ ఎస్టేట్ )

పీసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ అన్సారీ ఓటరు నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశీలన సందర్భంగా ఓటరు నమోదు కేంద్రాలను సందర్శించి, కొత్త ఓటర్ల నమోదు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, తొలగింపులు తదితర దరఖాస్తుల స్వీకరణ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వాములు కావాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు 14 వార్డ్ కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, 15 వార్డు కౌన్సిలర్ షఫీ,స్థానిక ప్రజాప్రతినిధులు,బి ఎల్ ఓ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
16 గురువారం జూలై 2026

## నేడు ప్రపంచ మిఠాయి సదస్సు ప్రారంభించనున్న సీఎం




హైదరాబాద్, జూలై 15: తెలంగాణలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి భూతమిచ్చేలా అనేక సంస్కరణలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ స్వీట్స్ అండ్ నమ్కిన్ మనుప్యాక్చరర్స్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన గురువారం హైదరాబాద్ హైటెక్స్ లో నిర్వహించనున్న ప్రపంచ మిఠాయి 19వ సదస్సు ప్రాంభోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ ఫిరోజ్ నక్వి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం బుధవారం సీఎంను ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ప్రపంచంలోని అనేక ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని పేర్కొన్నారు. వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఎన్ఎం ప్రతినిధులు జస్మత్ పటేల్, రితీష్ జాగిర్దార్, అఫ్తాబ్ జైదీ, నీలేష్, విపుల్, ముఖేష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనలో ప్రతి కులానికి యూనిక్ కోడ్ అవసరం

### – గుజ్జ సత్యం

### – కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేకు వినతిపత్రం

### – బీసీల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి: గుజ్జ సత్యం



హైదరాబాద్, జూలై 15: దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కులగణనలో ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ నేషనల్ కాస్ట్ కోడ్ (ఖఅఅనబవ చీఛఅశీఋశ్రీ ఋురవ జశీసవ) కేటాయించి, అదే కోడ్ ఆధారంగా కులగణన చేపట్టాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలేను కోరినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (బీసీ జేఏసీ) రాష్ట్ర కోఆర్డినేటర్ గుజ్జ సత్యం తెలిపారు.కేంద్ర మంత్రిని కలిసి సమగ్ర వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఒకే కులానికి వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లు, స్పెల్లింగ్‌లు, స్థానిక ఉచ్చారణలు ఉండడం వల్ల కులగణనలో తప్పిదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి కులానికి కేంద్ర ప్రభుత్వం ఒకే జాతీయ గుర్తింపు కోడ్ కేటాయిస్తే దేశవ్యాప్తంగా ఖచ్చితమైన జనాభా గణాంకాలు నమోదవుతాయని వివరించినట్లు చెప్పారు.

శాస్త్రీయ కులగణనతోనే సామాజిక న్యాయం

కులగణన ద్వారా లభించే గణాంకాల ఆధారంగానే భవిష్యత్తులో రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, నిధుల కేటాయింపులు, విధాన నిర్ణయాలు రూపొందనున్న నేపథ్యంలో, గణన ప్రక్రియ అత్యంత శాస్త్రీయంగా, పారదర్శకంగా ఉండాలని గుజ్జ సత్యం పేర్కొన్నారు. యూనిక్ కాస్ట్ కోడ్ అమలైతే డూప్లికేట్ నమోదు, స్పెల్లింగ్ పొరపాట్లు, ప్రాంతీయ పేర్ల వల్ల ఏర్పడే అయోమయం పూర్తిగా తొలగిపోతుందని అన్నారు.

కేంద్ర పరిధిలోని సమస్యలపై వినతి

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పూర్తి అమలు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (చీజదీజ) అధికారాల బలోపేతం, బీసీ విద్యార్థులకు మరిన్ని స్కాలర్‌షిప్‌లు, కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు వంటి అంశాలను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

సానుకూలంగా స్పందించిన అథవాలే

వినతిపత్రంలోని అంశాలను కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే శ్రద్ధగా విన్నారని, ముఖ్యంగా యూనిక్ నేషనల్ కాస్ట్ కోడ్ ప్రతిపాదనను సానుకూలంగా స్వీకరించారని గుజ్జ సత్యం తెలిపారు. సంబంధిత అంశాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

బీసీలకు ఖచ్చితమైన గణాంకాలే అభివృద్ధికి పునాది

దేశంలో బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఖచ్చితమైన కులగణన అత్యంత అవసరమని గుజ్జ సత్యం పేర్కొన్నారు. జనాభా ఆధారిత సంక్షేమ విధానాలు సమర్థవంతంగా అమలుకావాలంటే, కులగణనలో శాస్త్రీయ విధానాలను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ వ్యవస్థాపకులు చామకూర రాజు, రాష్ట్ర ఇన్‌చార్జి కేవీ గౌడ్, బీసీ సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాం, వెంకట్రామయ్య , బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ గంగపుత్ర వివిధ బీసీ సంఘాల నాయకులు, బీసీ జేఏసీ ప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ దరఖాస్తుల స్వీకరణ వేగవంతం చేయాలి: కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 15:– ఆరుట్ల గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలకు ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను అందజేసి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి అర్హులైన ఓటరికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికీ దరఖాస్తులు సమర్పించని ఓటర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫారాలను అందజేయాలని ఆయన కోరారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించే సమయంలో అధికారులు నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అవసరమైన వివరాలను తెలియజేసి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు మరియు స్వయంగా కార్యాలయాలకు రాలేని వారి కోసం బీఎల్‌వోలు నేరుగా వారి ఇళ్లకు వెళ్లి ఎస్ఐఆర్ దరఖాస్తులను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజు ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఏ. యాదయ్య, మాజీ ఎంపీటీసీ ఎల్. శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, బి. కృష్ణ, కె. బాబు, కె. బుగ్గ రాములు, సీహెచ్. శ్రీశైలం, సీహెచ్. శేఖర్, చీమర్ల క్రాంతికుమార్, ఎం.డి. అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి

## ఆరోగ్య సేవల అమలుపై అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 15:– రంగారెడ్డి జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాల అమలును అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి సమీక్షించారు. కొంగర కలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో కొనసాగుతున్న వివిధ జాతీయ ఆరోగ్య పథకాల పురోగతిని అధికారులతో పరిశీలించారు. తల్లి–శిశు ఆరోగ్య సేవలు, సార్వత్రిక టీకాల కార్యక్రమం, క్షయవ్యాధి నిర్మూలన చర్యలు, కుటుంబ సంక్షేమ పథకాలు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణతో పాటు వర్షాకాలంలో ప్రబలే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు, నిర్ధారణ కిట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జ్వరాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటి సర్వేలు నిర్వహిస్తూ ప్రజలకు పరిశుభ్రత, దోమల నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డా. కిరణ్మయి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి, ఉప డీఎంహెచ్‌వోలు, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నోడల్ అధికారులు, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా, లోకల్ ఇసుక రవాణా ఓవర్‌లోడ్ లారీలు, అక్రమ లోడింగ్ డబ్బులు వసూళ్లపై చర్యలు తీసుకోవాలని టీజీఎండీసీ జీఎం ఎల్లయ్య గారికి వినతిపత్రం.



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి, లకిడికాపూల్ దాచేపల్లి రవి తెలంగాణ రిపోర్టర్స్ ఇంచార్జి

పెద్ద అంబార్‌పేట ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ ) జనరల్ మేనేజర్ (జి యమ్ ) ఎల్లయ్య గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, రాజమండ్రి, కర్నూలు ప్రాంతాల నుండి తెలంగాణలోకి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని, ఓవర్‌లోడ్ ఇసుక లారీలు రాష్ట్రంలో సంచరిస్తున్నాయని, అలాగే మహబూబ్‌నగర్ జిల్లా డిండి పరిసర ప్రాంతాల నుండి అవసరమైన అనుమతులు లేకుండా లోకల్ ఇసుక రవాణా జరుగుతోందనే సమాచారం తమకు అందిందని తెలిపారు. ఈ అంశాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా, ఇసుక ర్యాంపుల వద్ద కాంట్రాక్టర్లు ఒక్కో లారీకి రూ.2,500 నుండి రూ.3,000 వరకు లోడింగ్ అమౌంట్ పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. టీజీఎండీసీ నిర్ణయించిన డీడీ (డి డి ) మొత్తాన్ని చెల్లించిన తర్వాత కూడా అదనపు వసూళ్లు చేయడం వల్ల చట్టబద్ధంగా పనిచేస్తున్న లారీ యజమానులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఇసుక రేట్లు లేకపోవడం, డీజిల్ ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల లారీ యజమానులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్రమ వసూళ్లను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు, ఇసుక ర్యాంపులు మరియు ఇతర కీలక ప్రాంతాల్లో తనిఖీలను మరింత కట్టుదిట్టం చేసి, అక్రమ ఇసుక రవాణా, ఓవర్‌లోడ్ లారీలు, అనుమతులు లేని లోకల్ ఇసుక రవాణా మరియు అక్రమ లోడింగ్ వసూళ్లపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలినట్లయితే బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్ద అంబార్‌పేట ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ కోరింది.వినతిపత్రం సమర్పించిన వారిలో పెద్ద అంబార్‌పేట ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలగోని భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు మునుకుంట్ల బలరాం గౌడ్, పేదగోని నర్సింహా, అసోసియేషన్ సభ్యులు మునుకుంట్ల శ్రీను, బోయపల్లి ప్రవీణ్, ముక్కర్ల లింగస్వామి, వంటల గణేష్, శంకర్, వర్థం లింగస్వామి, వంటల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాలలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు


### ఇండిపెండెంట్ సర్పంచ్ యమునా ప్రవీణ్‌తో పాటు వార్డు సభ్యులు, పలువురు నాయకులు పార్టీలో చేరిక

### గ్రామాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం : ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



గీసుగొండ, జూలై 15 హైదరాబాద్ ఎస్టేట్: గీసుగొండ మండలం కొమ్మాల గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొమ్మాల స్టేజి నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు కోలాటాలు, డప్పు చప్పుళ్లు, నినాదాల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొమ్మాల గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని, స్థానిక ఎమ్మెల్యేకు ప్రజల అండ ఉంటే అభివృద్ధి పనులు మరింత వేగవంతమవుతాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల భారంలోకి నెట్టిందని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని చెప్పారు. పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి తదితర సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులందరికీ అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం పరకాలలో ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు, వడ్డీలేని రుణాలు, స్త్రీనిధి రుణాల వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సబితా సమక్షంలో పలువురు యువకుల పార్టీ ప్రవేశం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 15:– మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్‌బడంగ్‌పేట్ ప్రాంతానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్కల కామేష్ రెడ్డి, అవినాష్ ఆధ్వర్యంలో వారు పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వం, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతో యువత స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన, రైతులు, మహిళల సంక్షేమం విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన పథకాలు ప్రజల ఆదరణ పొందాయని పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగాల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో కూడా జాప్యం జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
16 గురువారం జూలై 2026

# నటి సమీరా రెడ్డి ఫన్నీ పోస్ట్.. అసలు విషయం ఏంటో చూడండి!


తన కుమార్తె తనను కోర్టుకు తీసుకెళుతోందని ఓ తల్లిగా ప్రముఖ నటి సమీరా రెడ్డి చెప్పడం సోషల్ మీడియాలో అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఇది సీరియస్ విషయం కాదు, కేవలం ఓ సరదా సంఘటన మాత్రమే. ఈ ఊహించని పరిణామం గురించి సమీరా రెడ్డి ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ సరదా వీడియోను పంచుకున్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.బుధవారం నాడు సమీరా రెడ్డి పోస్ట్ చేసిన వీడియోలో ఆమె ఇలా మాట్లాడారు, "సాధారణంగా పిల్లలు తమ తల్లిదండ్రులను ఎక్కడికి తీసుకెళ్తారు? పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లకా? ప్రిన్సిపాల్ ఆఫీసుకా? స్కూల్ యాన్యువల్ డే ఫంక్షన్లకా? స్నేహితుల పుట్టినరోజు పార్టీలకైతే తప్పకుండా తీసుకెళతారు. కానీ నా కూతురు నైరా నన్ను ఎక్కడికి తీసుకెళుతోందో తెలుసా? కోర్టుకు! చూడటానికి ఇదొక్కటే మిగిలింది. ఏం జరుగుతుందో చూస్తూ ఉండండి" అని నవ్వుతూ చెప్పారు. "ఇంకా ఏం జరుగుతుందో నమ్మలేకపోతున్నాను" అని ఈ పోస్ట్‌కు క్యాప్షన్ జోడించారు.సమీరా రెడ్డి, ఆమె భర్త అక్షయ్ వర్దేకు ఇద్దరు పిల్లలు. 2015లో కొడుకు హన్స్, 2019 జులై 12న కూతురు నైరా జన్మించారు. 2014లో వివాహం చేసుకున్న ఈ జంట, తమ కుటుంబానికి సంబంధించిన మధుర క్షణాలను సోషల్ మీడియాలో తరచుగా పంచుకుంటారు. సమీరా రెడ్డి తన మాతృత్వపు అనుభవాలను, ప్రసవానంతర డిప్రెషన్, బరువు సమస్యల వంటి సవాళ్లను ధైర్యంగా చర్చిస్తారు.



తల్లులు తమను తాము అంగీకరించాలని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని ఆమె ప్రోత్సహిస్తుంటారు.ఇక సినిమాల విషయానికొస్తే, సమీరా రెడ్డి ఏకంగా 13 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ నటనలోకి అడుగుపెడుతున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న హారర్ థ్రిల్లర్ "చిమ్నీ" విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో ఆమె కాళీ అనే పాత్రలో కనిపించనున్నారు. ఓ దెయ్యం పట్టిన ప్యాలెస్‌లో తన కూతురిని కాపాడుకునేందుకు పోరాడే తల్లి కథ ఇది. గగన్ పూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, 'ఫీటస్ ఇన్ ఫెటు' అనే అరుదైన వైద్య పరిస్థితి ఆధారంగా తెరకెక్కుతుండటం విశేషం. ఈ సినిమాలో ప్రాచీ ఠాకూర్, శార్దూల్ రాణా, ఆదిత్య కుమార్ వంటి నటులు కూడా ఉన్నారు.

# సల్మాన్ కు కుట్రలు, కుతంత్రాలు తెలియవు

## : పూజా హెగ్డే



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌పై అందాల భామ పూజా హెగ్డే ప్రశంసలు కురిపించింది. సల్మాన్ చాలా మంచివాడని, అతనికి కుట్రలు, కుతంత్రాలు తెలియవని ప్రశంసించింది. కొంతమంది హీరోలు మాత్రం కుట్రలు పన్నుతుంటారని సంచలన వ్యాఖ్యలు చేసింది చేసింది. కానీ, సల్మాన్ మాత్రం గొప్ప వ్యక్తి అంటూ కొనియాడింది. మనసులో ఏది ఉంటే అది బయటకు చెబుతారని... అలా బయటకు చెప్పడం చాలా కష్టమని వెల్లడించింది.'అరబిక్ కుతు', 'మోనికా' పాటలు తన ఫేవరెట్ అని తెలిపింది. డాన్స్ చేసేటప్పుడు మ్యూజిక్‌ను ఎంజాయ్ చేయడాన్ని హృతిక్ రోషన్ నుంచి నేర్చుకున్నట్లు వివరించింది. ప్రభాస్ అంటే ఫుడ్ గుర్తుకు వస్తుందని చెప్పింది. సినిమాల విషయానికి వస్తే టాలీవుడ్‌లో పూజకు అవకాశాలు బాగా తగ్గిపోయాయి. ప్రస్తుతం ఆమె బాలీవుడ్, కోలీవుడ్‌పై పూర్తిగా ఫోకస్ చేస్తోంది. తమిళనాడు సీఎం విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్'లో పూజ హీరోయిన్ గా నటించింది.

# చరణ్ కోసం సుకుమార్ మాస్టర్ ప్లాన్..

## కథను మలుపు తిప్పే పాత్రలో నయనతార?



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, ప్రముఖ దర్శకుడు సుకుమార్ కలయికలో రాబోతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఆర్‌సీ17'పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ప్రతి చిన్న విషయం కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ సంచలన వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఓ అత్యంత కీలకమైన పాత్రలో కనిపించనున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది.సుకుమార్ సినిమాల్లో కేవలం హీరో, హీరోయిన్లు మాత్రమే కాకుండా కథాగమనాన్ని మలుపు తిప్పే సహాయ పాత్రలు కూడా చాలా బలంగా, గుర్తుండిపోయేలా ఉంటాయి. ఈ నేపథ్యంలోనే 'ఆర్‌సీ17' కోసం నయనతారకు ఒక పవర్‌ఫుల్ పాత్రను ఆయన డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె హీరోయిన్‌గా కాకుండా, కథకు వెన్నెముకగా నిలిచే పాత్రను పోషించనున్నారని సమాచారం. దక్షిణాదిలో అగ్రతారగా వెలుగొందుతున్న నయన్ ఎంట్రీతో ఈ సినిమాకు పాన్-ఇండియా స్థాయిలో మరింత బలం చేకూరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవలే మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రామ్ చరణ్ సినిమాలో కూడా ఆమె నటిస్తే, సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకడం ఖాయం. అయితే, ఈ వార్తలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవలే సుకుమార్ ఈ సినిమా ఫైనల్ నెరేషన్‌ను రామ్ చరణ్‌కు వినిపించగా, ఆయన కథ పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. స్క్రిప్ట్‌కు తుది మెరుగులు దిద్దేందుకు సుకుమార్ తన రచయితల బృందంతో కలిసి ప్రస్తుతం అమెరికాలో ఉన్నట్లు తెలుస్తోంది. కథలోని భావోద్వేగాలు, పాత్రల మధ్య సంబంధాలను మరింత బలంగా తీర్చిదిద్దే పనిలో ఆయన నిమగ్నమైనట్లు సమాచారం.అంతా అనుకున్న ప్లాన్ ప్రకారం జరిగితే, ఈ ఏడాది అక్టోబర్‌లో పూజా కార్యక్రమాలతో సినిమాను లాంఛనంగా ప్రారంభించాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవలే 'పెద్ది' చిత్రంతో మరో బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్న రామ్ చరణ్, ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. మొత్తం మీద 'రంగస్థలం' కాంబినేషన్ రిపీట్ అవుతుండటం, దానికి నయనతార లాంటి స్టార్ యాక్టర్ తోడవుతున్నారనే వార్తలు మెగా అభిమానుల్లో, సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ క్రేజీ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక వివరాల కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన బండ్ల గణేశ



ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ తన ఆస్తి వేలం వ్యవహారంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లారు. శ్రీ పరమేశ్వర పౌల్ట్రీ ఫామ్‌కు బ్యాంక్ అందించిన రుణాలకు గాను బండ్ల గణేశ్, ఆయన కుటుంబ సభ్యులు తమ ఆస్తులను పూచీకత్తుగా పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో లోన్ తీర్చలేదంటూ... కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియలో బ్యాంక్ కింద ఆస్తిని వేలం వేయడంతో గణేశ్ డెబ్ట్స్ రికవరీ ట్రైబ్యునల్ ను ఆశ్రయించారు. ట్రైబ్యునల్ ఆయనకు అనుకూల తీర్పు ఇచ్చింది. వేలం ప్రక్రియను రద్దు చేసి ఆస్తిని తిరిగి అప్పగించాలని, కొనుగోలుదారుకు సొమ్ము వడ్డీతో సహా వాపసు చేయాలని ఆదేశించింది.అయితే బ్యాంక్ ఈ తీర్పును సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టుకు వెళ్లింది. హైకోర్టు డీఆర్టీ ఉత్తర్వులను కొట్టేసి బ్యాంక్ చర్యలను సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ గణేశ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు వచ్చే సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. బండ్ల గణేశ్ ఈ వివాదంపై తన న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ కేసు సినీ, వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది.

# ఆ ఆనందపు క్షణాలు మళ్లీ వచ్చేసాయ్.. తడి అందాలతో సిమ్రాన్ సరికొత్త లుక్!

సెలబ్రిటీలు అటు సినిమాల పరంగా ఎంత బిజీగా ఉన్నా సరే ఇటు అభిమానులను ఆకట్టుకోవడానికి ట్రెండీ ఔట్ఫిట్ తో ఇంస్టాగ్రామ్ లో సందడి చేస్తూ ఉంటారు. ముఖ్యంగా అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా ఫాలోవర్స్ ను పెంచుకోవడమే లక్ష్యంగా దూసుకుపోతున్న ఈ సెలబ్రిటీలు అందం అభినయంతో అలరిస్తూ ఉంటారు. అంతేకాదు రోజుకొక అవుట్ ఫిట్ తో ఫ్యాషన్ ప్రియులను కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. అలాంటి వారిలో చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తూనే తన అందాలతో యువతకు నిద్ర లేకుండా చేస్తున్న బ్యూటీ సిమ్రాన్ చౌదరి. హైదరాబాదీ బ్యూటీ అయిన సిమ్రాన్ చౌదరి నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకోవడమే కాకుండా చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తూ అందర్నీ మెప్పిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే మరొకసారి తొలకరి జల్లులలో తడుస్తూ తన అందాలతో హొయలు పోయింది. ప్లెయిన్ శారీ పై చుక్కల రూపంలో డిజైన్ చేసిన ఖాదీ చీరను కట్టుకొని తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. ఆఫ్ స్లీవ్ వైట్ కలర్ బ్యాక్ హుక్ బ్లౌజ్ ధరించి తన అందాలను మరింత రెట్టింపు చేసుకుంది. ఇక జుట్టును వదిలేసి తొలకరి జల్లులలో తడుస్తూ మళ్ళీ నా హ్యాపీ రోజులు వచ్చేసాయి అంటూ కామెంట్ చేసింద్. చీర కట్టులో తడి అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసిన సిమ్రాన్ ఈ ఫోటోలకు క్యాప్షన్ గా తన అభిప్రాయాలను పంచుకుంది. తాజాగా ఈ ఫోటోలను షేర్ చేస్తూ.." నా మనసుకు అత్యంత ఆనందాన్ని ఇచ్చే చోటికి నేను తిరిగి వచ్చాను. మళ్లీ నా ఆనందపు క్షణాలు తిరిగి వచ్చాయి. ఇక ఈ ఫోటోలను చూసి నేను ఇంతగా ఆశ్చర్యపోవడానికి కారణం పవన్ అలాగే ప్రేమ్. మీ ఇద్దరితో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఇది నిజంగా ఒక సహకారంలా అనిపించింది. మనం ఇది చేయగలిగినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. భవిష్యత్తులో ఇలాంటి అద్భుతమైన ఫోటోలతో మళ్ళీ మీ ముందుకు రావాలని.. ఇలాంటి ఫోటోలను అద్భుతంగా క్యాప్చర్ చేయాలని పవన్, ప్రేమ్ లను నేను కోరుతున్నాను అంటూ కోరింది. మొత్తానికైతే సిమ్రాన్ షేర్ చేసిన ఈ ఫోటోలు, పంచుకున్న క్యాప్షన్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. 12 ఏళ్ల వయసులోనే కమర్షియల్ యాడ్స్ లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. పుట్టింది మాత్రం హైదరాబాదులోనే.. 1996 జూలై 17వ తేదీన జన్మించిన ఈమె హైదరాబాదులోని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో పదవ తరగతి వరకు చదివి, సెయింట్ ఫ్రాన్సిస్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ పట్టా అందుకుంది. మోడలింగ్ రంగంలో సత్తా చాటిన ఈమె 2012లో మిస్ ఆంధ్రప్రదేశ్ , టాలీవుడ్ మిస్ హైదరాబాద్, 2017లో ఫెమినా మిస్ ఇండియా, తెలంగాణ అవార్డులను కూడా సొంతం చేసుకుంది. 2014లో వచ్చిన హమ్ తుమ్ అనే చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమైన ఈమె.. ఈ నగరానికి ఏమైంది సినిమాతో హీరోయిన్గా ప్రేక్షకులను



ఆకట్టుకుంది. ఇక తర్వాత ఆ ఒక్కటి అడక్కు, వనవీర , సెహరి , పాగల్, చెక్ ఇలా ఎన్నో చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న సిమ్రాన్.. తాజాగా ఈ నగరానికి ఏమైంది 2 సినిమాలో నటిస్తోంది.

# 'చెన్నై లవ్ స్టోరీ'లో కిరణ్ అబ్బవరం పాత్ర ఇదే..

## పుట్టినరోజున వెల్లడించిన చిత్రబృందం



యువ హీరో కిరణ్ అబ్బవరం పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయన అభిమానులకు 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రబృందం ప్రత్యేక కానుక అందించింది. ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం పోషిస్తున్న పాత్రను అధికారికంగా పరిచయం చేసింది. ఇందులో ఆయన 'స్టీవెన్ శంకర్' పాత్రలో కనిపించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేస్తూ సినిమాపై మరింత ఆసక్తి పెంచింది.మాస్ మూవీ మేకర్స్ సంస్థ సోషల్ మీడియాలో ఈ ప్రకటన చేసింది. 'స్టీవెన్ శంకర్‌గా కిరణ్ అబ్బవరం గుర్తుండిపోయే నటనను కనబరుస్తారు. ప్రపంచవ్యాప్తంగా జులై 24న థియేటర్లలో కలుద్దాం' అంటూ శుభాకాంక్షలు తెలిపింది.ఈ చిత్రంలో కిరణ్‌కు జోడీగా శ్రీగౌరి ప్రియ నటిస్తోంది. ఆమె 'నివి' పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌లో స్టీవెన్ శంకర్, నివి మధ్య జరిగే సంభాషణ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మొదటి ప్రేమ గురించిన నివి అభిప్రాయానికి స్టీవెన్ శంకర్ భిన్నమైన కోణంలో సమాధానం చెప్పే సన్నివేశం ఆసక్తిని పెంచింది.దర్శకుడు రవి నంబూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతో పాటు స్క్రీన్‌ప్లే కూడా అందించారు. కథను సాయిరాజేశ్ అందించగా, ఆయనే నిర్మాతల్లో ఒకరిగా ఉన్నారు. ఎస్‌కేఎన్ మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ సంస్థలపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని సహ నిర్మాతగా వ్యవహరించారు.ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. విశ్వాస్ డేనియల్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించారు. అనంత శ్రీరామ్ పాటలు రాయగా, సంతోష్ నాయుడు ఎడిటర్‌గా పనిచేశారు. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.





